21 & 22 వ శ్లోకం :-

"అర్జున ఉవాచ। సేనయోరుభయోర్మధ్యే రథం స్థాపయ మేఽచ్యుత ॥ 21 ॥
యావదేతాన్నిరీక్షేఽహం యోద్ధుకామానవస్థితాన్ ।
కైర్మయా సహ యోద్ధవ్యమస్మిన్ రణసముద్యమే ॥ 22 ॥

" అర్జునుడిట్లు పలికెను -- ఇంతలో నేను యుద్ధము చేసే కోరికతో సంసిద్ధులైన వీరిని చూచెదను, ఓ అచ్యుతా! (స్వరూపము నుండి చ్యుతి లేనివాడా) నా రథమును రెండు సేనల మధ్యయందు నిలుపుము. ఈ యుద్ధము యొక్క పెద్ద ఉద్యమము నందు నేను ఎవరితో యుద్ధము చేయవలెనో చూచెదను."

→ అచ్యుత - అవతారం అనేది చాలా మందిలో ఉండగా గుర్తింపు ఉండదు. అవతారం చాలించిన తరువాత గుర్తింపులోనికి వస్తుంది

ఉదా: రాముడు - రాజ పుత్రుడు, చాలా ధర్మ బద్ధమైన జీవితం గడిపాడు. అని అలాగే శ్రీకృష్ణుడు - అవతార పురుషుడని కొద్ది మందికే అవగాహన ఉంటుంది. వాళ్ళలో అర్జునుడు ఒకడు

→ అచ్యుతా - జారిపోవుట లేనివాడా: మాట జారిపోకుండా మాట నిలబెట్టుకొన్న మనిషి. - దుర్యోధనుడు, అర్జునుడు వెళతారు శ్రీకృష్ణుని దగ్గరకి

→ అర్జునుడి Qualification - శ్రీకృష్ణుడు taking a nap. వీళ్ళు వెళతారు. అర్జునుడు వెళ్ళి పాదాల సమీపంలో, దుర్యోధనుడు శిరస్సు దగ్గర కూర్చుంటారు. ఇద్దరూ కోర్కెని ఉంటారు. ఇద్దరి purpose ఒకటే

శ్రీకృష్ణుడు - నటవరుడు - He wakes up & మొట్ట మొదట అర్జునుని చూస్తాడు. కులాసా మాట్లాడి, తరువాత దుర్యోధనుని చూస్తాడు.

→ Resources 2 units - & first choice అర్జునుడికే

① నారాయణీ సైన్యము ② నేను (శ్రీకృష్ణుడు) - ధనస్సు, ఆయుధాలు పట్టను యుద్ధం చేయను.. I am the 2nd unit ఇప్పుడు నీకు ఏం కావాలో కోరుకో అంటాడు అర్జునునికి

* → It's a choice, very huge choice it is. ఇప్పుడు.

* ఇది ఎలాగంటే మన ముందు సకల భోగ భాగ్యములతో తులతూగే సంసారము ఉన్నది, ప్రపంచం. అనే భాగాలు ఉన్నాయి. ఈ ప్రపంచంలో పంచ విధములైన భోగములు ఉన్నాయి. ఇవి రెండు జ్ఞానేంద్రియాలకి తృప్తిని ఇవ్వగల భోగాలు ఉన్నాయి. ప్రపంచంలో ఒకవైపు.. ఇంకొక వైపు 'తత్త్వజ్ఞానము' ఉంది

FEBRUARY 2019

M	T	W	T	F	S	S
•	•	•	•	1	2	3
4	5	6	7	8	9	10
11	12	13	14	15	16	17
18	19	20	21	22	23	24
25	26	27	28	•	•	•

→ ఈ రెండింటిలో మీకు choice, you cannot have both.
ఇదో కొంత; అదో కొంత కుదరదు.. ఎందుకంటే ప్రాపంచిక భోగముల మీద
పూర్తి వైరాగ్యము ఉన్నవాడికి మాత్రమే ఆత్మ జ్ఞానము లభిస్తుంది.
→ కాబట్టి ప్రాపంచిక విషయములను పూర్తిగా తిరస్కరించినప్పుడు మాత్రమే
ఆత్మజ్ఞానము లభిస్తుంది. Now what is the choice, what you choose
→ మనిషి ముందు ఈ choice ఎప్పుడూ ఉంటుంది. శ్రేయః, ప్రేయః
శ్రేయః - మేలుకరము, ప్రేయః - ప్రియమైనది eg:- Buffe item
→ Diting people - Daily to day - choice, terrific & highly painful choice
→ అలాగే జీవితంలో కూడా శ్రేయః, ప్రేయః -
శ్రేయః అంటే ఆత్మ జ్ఞానము, భగవద్గీత, ఉపనిషత్తులు వాటియొక్క
అధ్యయనము.
ప్రేయ - ప్రియమైనది. వినడానికి, ఆచరించటానికి ఉల్లాసంగానే ఉంటుంది
→ ఈ రెండింటిని జాగ్రత్తగా వేరుచేసి, జాగ్రత్తగా అర్థం చేసుకొని, దీని సారం
మాత్రమే అర్థం చేసుకొని, ధీరః అంటే ధీరుడు - వివేకి, శ్రేయస్సును pickup
చేసి ప్రేయస్సును పక్కన పెడతాడు
→ అర్జునుడు సరిగ్గా అదే చేశాడు. అర్జునుడు నాకు నువ్వే కావాలి He doesnot
have any doubt. అయన ఏమన్నాడంటే హే కృష్ణా నాకు నువ్వే కావాలి, సైన్యం
గురించి నాకు చింత లేదు.
→ ఆ నారాయణి సైన్యం మొత్తం మట్టుపెట్టబడుతుంది యుద్ధంలో, కాబట్టి
మనకి జీవితంలో అంగబలం, అర్థబలం కావాలా! ఈశ్వర శరణాగతి కావాలా?
*→ ఈశ్వరుడు He won't do anything for you. నీ కర్మఫలాన్ని
నీవు అనుభవించక తప్పదు. సుఖం అయినా దుఃఖం అయినా. ఆయన
చక్రం ఏమి అడ్డు వేయడు. నీ కర్మ ఫలాలే నీవు అనుభవించాల్సిందే. నేను
మరో బలాన్ని ఇస్తాడు అంతే, కర్మఫలాన్ని నీకు సుఖ, దుఃఖాలకి, నేను
తీసి పడేస్తాను, నిను అలా Happy గా పెట్టేస్తా. No, Nothing doing
It is a choice కాబట్టి సాధారణంగా మానవులు ఎటువంటి
choice తీసుకుంటారంటే అంగబలము, అర్థబలము లాంటి choice ని తీసుకు-
-ంటారు కానీ, నాకు కేవలం ఈశ్వర శరణాగతి మాత్రమే చాలు ఇంకేం
అక్కర్లేదు అనే choice ఇంకెవరు చేయరు.
→ ఎందుకంటే మానవులు ఈశ్వరుని ప్రార్థిస్తున్నాము
అనే సందర్భంలో కూడా, ఈశ్వరుడు పేరుకే ఈశ్వరుడు కానీ
వీళ్ళు ప్రార్థించేవన్నీ భోగాలే. మనం ఏ బలం ఉన్నా అంతే గానీ కదా.
*→ కాబట్టి భోగముల ముందు కొద్ది గయాలకి ఈశ్వరుడు
దొరకడు. ఈశ్వరుడు కావాలనుకుంటే భోగాలు పక్కన పెట్టాలి

Central Excise Day • 24 Sunday

Priority Assignment

MARCH 2019

S	M	T	W	T	F	S
31	•	•	•	•	1	2
3	4	5	6	7	8	9
10	11	12	13	14	15	16
17	18	19	20	21	22	23
24	25	26	27	28	29	30

నం పూర్ణ తత్వమైనా లభిస్తుంది, లేకపోతే క్షణికమైన భోగమైనా లభిస్తుంది. ఏదో ఒకటి you have to choose

→ Arjuna knows శ్రీకృష్ణుడు నా పక్కన ఉంటే చాలు, నా రథానికి సారథిగా ఉంటే చాలు. (రథ దృష్టాంతం - ఈ జీవిత రథానికి శ్రీకృష్ణుడే చోదకుడు గా ఉండాలని. ఎలా ఉంటాడు? శ్రీకృష్ణుడు చోదకుడు ఎలా అవుతాడు? మీరు ఏపని చేయటానికి ముందైనా సరే. ఒకసారి పరమేశ్వరుణ్ణి ప్రార్థించి ఆ పని మొదలు పెడతారు. అప్పుడు దాని అర్థం ఏమిటి? ఈశ్వరుడు చోదకుడు, నడిపించేవాడు. ఈ విధంగా మనం చేసే దాన్ని ఈశ్వరుణ్ణి చోదకునిగా చేసుకొని జీవించటం దీనికే "కర్మయోగము" అని పేరు. ఇప్పుడు మనం ఏదైనా ఒక అధర్మాన్ని, హింసని చేయాలనుకున్నప్పుడు. ఈశ్వరుని స్మరించి చేయగలమా చేయలేం.

→ ఈశ్వరున్ని, స్మరించి, ఈశ్వరుని ప్రార్థిస్తే ఇక అధర్మం చేయలేడు. అధర్మం చేసేవానికి ఈశ్వరుని ఎలా ప్రార్థిస్తారు? కాబట్టి ఈశ్వరుణ్ణి ప్రార్థించి దేవుని ముఖం చూసి ఈ పని 'చేస్తాను' అంటే ఆ పని ధర్మమే అవుతుంది

→ ఈశ్వరుడు కావాలి, ఈ సర్వము కావాలి అంటే ఈశ్వరుడే కావాలి దీన్ని శరణాగతి అంటారు. శరణాగతి అంత కఠినమైనది అదేకాని ఇంకోటి లేదు. " చేయటం చాలా కష్టం. శరణాగతి (1%) చేయగలిగితే ఆ క్షణంలో శోకాలు భయాలు పూర్తిగా తొలగిపోతాయి. శోకాన్ని, భయాన్ని నివారించేందుకు. శరణాగతి అంటే బలమైన సాధనము నభూతో, న భవిష్యతి.

→ ఎప్పటికైనా మనం శరణాగతికి అర్థం చేసుకొని, శరణాగతి చేయటం నేర్చుకుంటేనే మనకి జీవితంలో ఈ మిగిలిన శేష జీవితం సుఖంగా ఉంటుంది గాని. శరణాగతి చేయటం చాతకాకపోతే, ఈశ్వరుని భరోసామీద బ్రతకాలి కాని, ఇతర విషయముల యొక్క భరోసామీద బ్రతుకుతుంటే. It will not work. అంటే శోకము, భయము. ఈ రెండూ పోవు. శరణాగతి వల్లనే ఈ శోకము, భయము అనే ప్రధానమైన దుఃఖ హేతువులు పోతాయి. చాలా Important point.

Assignment → అర్జునుడు శరణాగతి Priority చేస్తాడు.

→ అయితే ఇక్కడ అర్జునుడు He is making a mistake ఏమిటంటే Mistake అంటే "శ్రీకృష్ణుణ్ణి ఆదేశిస్తున్నాడు."

FEBRUARY 2019

M	T	W	T	F	S	S
•	•	•	•	1	2	3
4	5	6	7	8	9	10
11	12	13	14	15	16	17
18	19	20	21	22	23	24
25	26	27	28	•	•	•

→ Master of the chariot - Driver Duty

→ He has to open b/s we are paying for him అన్నట్టుగా అహంకారంగా ఉంటారు. ధనాహంకారం ఉండవచ్చు. It is supposed to be ok in the social life, But ఆధ్యాత్మిక జీవనంలో ఎటువంటి అహంకారమైన దోషమే. అహంకారం ఏరూపంలో ఉన్నా దోషమే కదా ఆధ్యాత్మిక జీవనంలో

→ So ఈ అర్జునుని యొక్క అహంకారము ఒకింత పాలు సూచిస్తుంది. He is making a mistake - "శ్రీకృష్ణా నువ్వు నా రథానికి Driver గా వచ్చినావోయ్. ఎంత భాగ్యం! ఇప్పుడు నువ్వు చెప్పు ఏం చేద్దామో, అని అడగొచ్చు కదా లేకపోతే ఏం బావా ఎలా proceed అవుదాం? shall we wait here only? or shall we look around? అని అడగొచ్చుగదా. అలా ఏం అడగలేదు. ఒక్క క్షణం ఆ విషయం ఆవహిస్తుంది. ఎంతటి వాడైనా ఆ మాయకు లొంగిపోక తప్పదు. ఒక్క క్షణం మోహానికి పొందుతాడు. పొందీ ఎందుకంటే అతనెంతటి అనేకులలో పోరాటము గా శ్రీకృష్ణునితో అంటున్నాడు ఏమని: న "సేనయోరుభయోర్మధ్యే రథం స్థాపయ మేఽచ్యుత"

→ Suddenly he forgot, that as though he forgot. అచ్యుత అని సంబోధించి కూడా, మధ్యమ పురుష ఏకవచనం స్థాపయ. అలా అనకూడదు ఎప్పుడూ. పెద్దవాళ్ళ drive చేస్తున్నప్పుడు వెనకాల Master seat లో కూర్చుని "ఆ పోనీ" అనకూడదు. ఆ ఇంకా వెళ్ళమంటే ఆజ్ఞ. కానీ అర్జునుడు అలా అనకూడదు. ఇంకా ఎలా అంటున్నాడో తెలుసా: "మమ్మధ్యే" నా రథము

→ ఏమిటి. ఇది నా రథమా, భగవంతుని రథమా? దీనికి పంచభూతాలతో మనం నిర్మాణం చేస్తామా? భగవంతుడు నిర్మాణం చేసి ఇదే వాడుకోరా అని ఇచ్చాడు. దానితోటి జీవన యాత్ర చేస్తున్నాం. దేవుడిచ్చిన రథం కానీ నా రథం కాదిది. ఇదే మమకారం అంటారు. మేరథం - Another mistake He should not say that. రథాన్ని No mans land లోకి తీసుకెళ్తే మనం అన్నీ చూడొచ్చేమో అని suggest చేయాలి కానీ, Direct గా "హే అచ్యుత! మే రథం స్థాపయ" స్థాపించుము - మధ్యమ పురుష ఏకవచనం, ఏకవచన సంబోధనము చేసి Driver కి చెప్పినట్టు చెపుతున్నాడు: "రెండు సేనల మధ్యలో నిలబెట్టు".

→ ఇక్కడ ఇంకా కొంత symbolysim ఉంది, we will come back to that

RCH 2019

M	T	W	T	F	S
•	•	•	•	1	2
4	5	6	7	8	9
11	12	13	14	15	16
18	19	20	21	22	23

Priority

Assignment

6 వ పాఠము
"అర్జున విషాద యోగము"

21 & 22 - శ్లోకం :

→ Command చేయటం అనేది, శ్రీకృష్ణునికి, న్యాయం కాదు. So But still He is doing that. సాధారణంగా మనిషి కష్టాలలో పడబోయేముందు ఇటువంటి ప్రవృత్తి వస్తుంది. అహంకారము. ఎక్కడ అహంకారము ఎప్పుడైతే వస్తుందో అప్పుడే కష్టాలు సమీపంలోనే ఉన్నాయని సూచిస్తుంది

→ రథం ఎందుకు ఉభయ సేనల మధ్యలో నిలబెట్టాలి? justification - ఎందుకంటే "యావదేతాన్ నిరీక్షేహం యోద్ధుకామాన్ అవస్థితాన్" యుద్ధము చేయాలనే కోరిక కలవారై వచ్చి నిలబడినారు. అవస్థిత. ఎవరు? దుర్యోధనుని సైన్యంలో ఉన్నవాళ్ళు. వాళ్ళను నేను చూస్తాను. చూసేదేంలాభం? అంటే కైర్మయా సహ యోద్ధవ్యం అస్మిన్ రణ సముద్యమే. రణ సముద్యమము, ఈ యుద్ధం యొక్క పెద్ద కార్యం అది, Major program, ఈ ప్రారంభమైన ఈ కార్యక్రమంలో నాకు opposit గా నిలబడి ఉన్నవారు ఎవరు! నేను ఎవరెవరితో యుద్ధం చేయాల్సి ఉంటుంది?

23 వ శ్లోకం :

"యోత్స్యమానానవేక్షేహం య ఏతేఽత్ర సమాగతాః |
ధార్తరాష్ట్రస్య దుర్బుద్ధేర్యుద్ధే ప్రియచికీర్షవః || 23 ||

"ఎవరైతే ఇక్కడ సమావేశమున్నారో, యుద్ధమును చేయబోయేటట్టి వారిని నేను చూచెదను. దుర్బుద్ధియగు ధృతరాష్ట్ర పుత్రునకు (దుర్యోధనునకు) వారు యుద్ధము నందు ప్రియమును చేయగోరుచున్నారు"

→ ఈ శ్లోకానికి కొంత ప్రాధాన్యత ఉన్నది. ఏమంటే అర్జునుని హృదయంలో తీవ్రమైన రాగద్వేషాలు ఉన్నవి అనే విషయం మనకి ఈ శ్లోకాలని బట్టి తెలుస్తుంది

→ అతను అంటాడు "అహం యోత్స్యమానాన్ అవేక్షే" నేను యుద్ధమును చేయగోరు వారిని, అవేక్షే - చూస్తాను.

→ యే - ఎవరైతే ఏతే - వీరు, అత్ర సమాగతాః - ఈ యుద్ధరంగానికి వచ్చి ఉన్నారో. దూరం నుంచి చూసినట్లైతే దుర్యోధనుని సైన్యం కొంత విస్తృతమైన సైన్యంలా కనబడుతుంది. ఈ వచ్చినవాళ్ళు అందరూ ఎవరు! వీళ్ళందరితో మేము యుద్ధము చేయాల్సింది కదా, వీళ్ళు ఎవరు? I want to see their faces. ఎందుకని? ఎందుకంటే చూడు వీళ్ళంతా దుర్యోధనుని

APRIL 2019

S	M	T	W	T	F	S
•	1	2	3	4	5	6
7	8	9	10	11	12	13
14	15	16	17	18	19	20
21	22	23	24	25	26	27
28	29	30	•	•	•	•

Priority Assignment

నిలబడి ఉన్నవాళ్ళే, వీళ్ళు తప్పనిసరిగా దుష్టులే అయి ఉంటారు.
ఎందుకంటే వాళ్ళు దుష్టుని యొక్క పక్షంలో చేరి మామీదకి యుద్ధానికి
వస్తున్నారు కాబట్టి వాళ్ళని ఓ పట్టు పట్టాలి, ఎందుకంటే దుర్బుద్ధి,
దుష్టబుద్ధి అయినటువంటి ధృతరాష్ట్రుడు, అంటే దుర్యోధనుని యొక్క
పక్షన చేరి ప్రియ చికీర్షవః - వీళ్ళు దుర్యోధనుని పక్షాన చేరి ప్రీతిని కలిగించుటకు
ప్రయత్నం చేస్తున్నారు.

→ అంటే శత్రు భావము, ద్వేష భావము నిండా మనసులో పెట్టుకొని
అతను రణంలోనికి దిగుతున్నాడు. అందరూ మనవాళ్ళే ఏదో దురర్థం కొద్దీ
ఇలా యుద్ధం వచ్చింది, మన duty మనం చేద్దాం అనే ధోరణిలో అతను
ఆ Gita Modern లో అతను దిగలేదు. ఇంక గీత ఉపదేశం కాలేదు
కదా. ~~కా ఈ~~ కం అతను ఈ విజయం నేను తప్పనిసరిగా పొంది తీరాలి
ఈ శత్రువులు వీళ్ళందరు కూడాను, దుర్యోధనుని పక్షాన నిలబడ్డారు అంటే
వారు తప్పనిసరిగా శత్రువులు దుష్టులు. కనుక వీళ్ళందరినీ కూడా నేను
సంహరించి తీరవలసిందే అనే ఒక తీవ్రమైన విద్వేష భావంతోటి ఆయన
యుద్ధరంగంలో ఉన్నాడు.

→ దీన్ని "Killing Spirit" అని అంటారు. ఈ Killing Spirit ఇది
అత్యవసరము జీవితంలో అని ఆధునిక సామాజిక శాస్త్రవేత్తల అభిప్రాయం.
ఇది చాలా ముఖ్యం, మనం We have to resist. తప్పనిసరిగా ఎదురువాడు
శత్రువనో, చెడ్డవాడనో నిర్ధారణ అయిపోయిన తరువాత మనకున్న శక్తి, యుక్తి,
అంతా ఉపయోగించి వాడికి విరుద్ధంగా మనం Act చేసి వాడిని దెబ్బ
తీసి, ఓడగొట్టి ఎట్టి పరిస్థితిలోను వాడిమీద విజయాన్ని సాధించి
తీరవలసిందే. Eg:- Indians vs Pakisthan - Never say Die spirit
అది ఒక లోటు, అది ఎంతయినా నిందించదగిన విషయం - అనే ఒక opinion

→ కానీ పెద్దలు దీన్ని ఒప్పుకోరు. పెద్దలు ఏమంటారంటే ఆ Killing spirit
అనవసరం అంటారు. Killing Spirit అనేది, Ambitious Attitude,
Compititive, Highly self centered Approach towards the issues
of life It is supposed to be a qualification, a vertue in the
modren Management.

→ దాని vertue కింద ఎవరూ Consider చేయరు. కాబట్టి యుద్ధం చేస్తాము,
Assignment కర్తవ్యం కాబట్టి యుద్ధం Priority చేస్తాను. యుద్ధము యొక్క
ఫలము గొప్పది కాబట్టి యుద్ధం చేయటం కాదు. యుద్ధము
వలన లభించే ఫలము రాజ్యాధికారము, ఆ ఫలం గొప్పది, కాబట్టి
to Reach that Goal, Battle is a meance. Goal is vertues

MARCH 2019

M	T	W	T	F	S	S
•	•	•	•	1	2	3
4	5	6	7	8	9	10
11	12	13	14	15	16	17
18	19	20	21	22	23	24
25	26	27	28	29	30	31

• World Kidney Day

therefore mense becomes virtuaves, Goal determine the verture of meance అనే Approach that is not Acceptable in Gita

→ Goal ని బట్టి, ఫలితాన్ని బట్టి మీరు ప్రస్తుతం చేయాల్సిన కర్తవ్యం యొక్క మంచి, చెడ్డలని ఎప్పుడూ నిర్ణయించకూడదు. The End will never justify the means. ఇది మన Philosophy. So this is one thing

→ Secondly - ఎదుటివాడు మనకి శత్రువుగా నిలబడి ఉన్న వానిపై మనం శత్రుభావాన్ని కలిగి ఉండాల్సిన అవసరం లేదు. Not necessary

Eg:- Assembly / Parlament - olden days & Nowadays

→ గీత లో Duty consiousness & Ambision కంటే ఎక్కువ ప్రాధాన్యం ఇస్తారు. Ambision, Achivement of Goals, Compititivness, Winning against the so called enemy, ఇవన్నీ vertues కింద consider చేయరు.

→ Just commitment to duty, even the so called enemy is treated with love & respect. And accepting the result with Magnanimity ఇవన్నీ vertues కింద consider చేయబడతాయి. అసలు ఇక్కడ Paradime అంతా కూడా Different గా ఉంటుంది. అది మనం చూస్తాము

→ ఈ Point దగ్గర అర్జునుడు లేవనెత్తిన ద్వేషము, శత్రుభావము కలిగి ఉండేవాడు అది మనకి నిర్ధారణ అయిపోతుంది ఆ శ్లోకాన్ని బట్టి. అంచేతనే శ్రీకృష్ణుడు భగవద్గీత లో అర్జునుడిని సన్యాసం తీసుకుంటా నంటే, సన్యాసానికి ఖంగారు లేదు, కొంత కాలం ఇంకా కర్మయోగం చేయి. సన్యాసానికి ఖంగారు లేదు. ఇప్పుడు తొట్టెనల్లుగానే సన్యాసం అయినా కూడా తిరుగుతూ ఉంటాడు అంతకంటే ఏముంది?

→ సన్యాసం తీసుకోవాలనే Idea వచ్చిన వెంటనే మనస్సు పవిత్రమయిపోయి, ద్వేషాలేవీ పోయి అయిపోతుందా ఏమి? అలా ఏమీ అవదు. దాన్ని Process చేయాల్సి ఉంటుంది. సన్యాసం తీసుకోక ముందు Process చేస్తే మంచిది. తీసుకున్న తరువాత కూడా Process చేయొచ్చు. ఆ మాత్రం వివేకం ఉంటే. తీసుకోక ముందు Process చేయక, తీసుకున్న తరువాత Process చేయకపోతే మనిషి He remains a Bundle of likes & dislikes. కాబట్టి సన్యాసాన్ని తీసుకోవటానికి ఖంగారు లేదు, అర్జునునికి అర్హత లేదు ప్రస్తుతంలో అని మాటే శ్రీకృష్ణుడు చెప్పబోతున్నాడు. ఆ సత్యాన్ని మనం ఈ శ్లోకంలో గమనించవచ్చు.

→ ధుర్యోధనుని పక్కన నిలబడితే వాడు దుష్టుడే, వాడు అయోగ్యుడు, అధర్మానికి కొమ్ము కాసినవాడు కాబట్టి వాడు అలా తీసేయటం తరువాయి ఇంక ఏమి ఆలస్యం లేదు. ఒకే ధోరణిలో మాట్లాడుతున్నాడు. అది సరికాదు. భీష్మాదులందరూ ఈ సందర్భంలో ఈ పక్కన నిలబడి యుద్ధం చేయటం మన కర్తవ్యం అనుకొని నిలబడ్డారు

Priority Assignment

APRIL 2019

S	M	T	W	T	F	S
•	1	2	3	4	5	6
7	8	9	10	11	12	13
14	15	16	17	18	19	20
21	22	23	24	25	26	27
28	29	30	•	•	•	•

Wk. 11 → The Point is అర్జునుని మనస్థితి సర్వసంగ పరిత్యాగానికి అనుకూలమైనది కాదు అని మనకి ఆ Dilog ని బట్టి అర్థమవుతుంది

24వ శ్లోకం :

సంజయ ఉవాచ । ఏవముక్తో హృషీకేశో గుడాకేశేన భారత ।
సేనయోరుభయోర్మధ్యే స్థాపయిత్వా రథోత్తమమ్ ॥ 24 ॥

→ అర్జునునికి గుడాకేశ అని పేరు ఉంది ఆ పేరు ఎందుకు వచ్చిందంటే గుడాకా అంటే నిద్ర. ఈశ అంటే జయించినవాడు నిద్రను జయించినవాడు

→ ఒక కఠినమైన సమయంలో నిద్రను జయించినవు చాలా మంచిది. Physically strength, stamina నీ Proove చేసావు మంచిది కానీ, అజ్ఞానము అనే నిద్రని కూడా నీవు జయించాల్సి ఉంటుంది - గుడాకా అంటే, నిద్ర అంటే అజ్ఞానం కూడా ఒక నిద్ర

→ నిద్రలో ఏమీ తెలియదు కదా! మనం జాగ్రదవస్థలో ఉన్న ఆత్మస్వరూపం ఏమీ తెలియకుండా. దేహం, నేను, అహంకారం అనే ఉపాధియే ఆత్మ అనుకుని ఏదో బ్రతికేస్తుంటే అదికూడా ఒక రకమైన నిద్రయే. అజ్ఞాన నిద్ర అది ఈ అజ్ఞాన నిద్రలో మనిషి నడుస్తూ ఉంటాడు తెలివిగా ఉన్నాను అని అనుకుంటూ అజ్ఞాన నిద్రలో నిద్రిస్తూ ఉంటాడు.

→ మూడు నిద్రావస్థలు అన్నారు. ఏమిటి? - నిద్రపోవటం ఒకటి, మెలకువగా ఉండటం ఓ నిద్రావస్థ, కలలు కనడం ఇంకో నిద్రావస్థ మూడూ నిద్రలే.

→ అజ్ఞానం అనే Point సమానంగా ఉంది కనుక మూడూ నిద్రావస్థలే అని చెప్పారు

→ ఈయన గుడాకేశుడయితే ఆయన హృషీకేశుడు. హృషీక, ఈశ: ఇంద్రియములకు ప్రభువు. సకల ప్రాణుల లోపల ఇంద్రియ వ్యాపారములన్నింటికి కూడా మూలంగా ఉండే ఏ శక్తి గలదో అనికి, ఈశ్వరుని శక్తియే.

* → ఈ శ్లోకం లో ప్రాధాన్యత ఏంటంటే "ఆజ్ఞాపాలక భగవాన్" అనే ఒక
* విలక్షణమైన ఈశ్వరుని రూపాన్ని మనకు కనిపించ చూపిస్తాడు. సాధారణంగా లోకంలో ఈశ్వరుడు అంటే ఎటువంటి భావన ఉంటుందంటే సర్వశక్తిమంతుడు సర్వజ్ఞానము గలవాడు. సర్వులను శాసించువాడు. నియామకుడు. శాసిస్తూ ఉంటాడు. Eg:- Judgement day

Assignment

Priority

MARCH 2019

M	T	W	T	F	S	S
•	•	•	•	1	2	3
4	5	6	7	8	9	10
11	12	13	14	15	16	17
18	19	20	21	22	23	24
25	26	27	28	29	30	31

08:00 → ఎవని హృదయం పక్షి ఈకవలె తేలికగా నుండునో, కాబట్టి బరువైన హృదయం ఉంటే ఆ Judgement day లో fail అయిపోతాడు. తేలికయిన హృదయం, తేలికగా ఉండటం.

09:00 అంటే కోపాలు, తాపాలు తక్కువగా ఉండటం, భయాలు, కోరికలు తక్కువగా ఉండటం

→ Eg:- Coffe కావాలా అంటే - కోపం . ।

10:00 → Take things easy, Bless others all the time. ఎవరైనాడు మన standard కి fit అయ్యేవాడు కావచ్చు, కాకపోవచ్చు. ఒక standard వారికి

11:00 ఉంటుంది. Etiquette అంటాం (ప్రవర్తనా నియమావళి) వారికి ఉంటుంది. ఇలా ప్రవర్తించాలి ఎవరైనాడు మన విషయంలో అని అనుకుంటాం. కానీ అందరూ అలాగ

12:00 ప్రవర్తించరు. వాడు ఎలా ప్రవర్తించినా, మన వైపునుంచి only Blessing No problem. ఆ విధంగా Bless చేసుకుంటూ పోవటం, కోపతాపాలు

Lunch పెట్టుకోకపోవటం. ద్వేషం పెట్టుకోకపోవటం. అదొక పద్ధతి

→ రెండు భవిష్యత్ గురించి భయపడకపోవటం. భవిష్యత్ గురించి

13:00 భయపడుతున్నారంటే అర్థం వాడికి ఈశ్వరుడంటే భక్తి లేదని అర్థం. భక్తి ఉన్నవాడు ఎలా భయపడతాడు. శరణాగతి యొక్క లక్షణం ఇది కూడా

14:00 తెలిస్తే వాడికి భవిష్యత్ గురించి భయం ఉండకూడదు. భవిష్యత్ గురించి భయపడుతున్నారంటే, భవిష్యత్ ని Manipulate చేస్తున్నారంటే వాడు

15:00 శరణాగతి అనే తత్త్వానికి విరుద్ధంగా పోతున్నారు అని అర్థం. అందుగురించే నేను ఊరికే జాతకాల వెంట పడకండి అని చెబుతుంటా. మీరు జాతకం

16:00 చూపిస్తున్నారంటే అర్థం ఏమిటి? భవిష్యత్ గురించి తెలుసుకొని ఏం చేస్తారు. దానికి ఏదో విరుగుడు ఉపాయం చూడాలని చూస్తారు. అంటే మీరు వర్తమాన

17:00 కాలాన్ని Manipulate చేస్తుంటారు (ఎలాగో చేస్తారు) భవిష్యత్ ని కూడా ఇప్పటినుంచే Manipulate చేసేద్దామని అభిప్రాయం. Rail reservation

18:00 చేసినట్టుగానే, ప్రయాణానికి ముందు Rail Reservation చేస్తాం. So that journey will be Easy. అదేవిధంగా 2024 లో ఏదైనా అనారోగ్యం వస్తుంది అని

Eve. తెలిస్తే, దానికి ముందే విరుగుడు వేసుకొని కూర్చుంటాం. 2024లో అనారోగ్యం చేయకూడదు, ధననష్టం కలగకూడదు, కుటుంబంలో కలహాలు ఉండకూడదు. ఈ విధమైనవి ఏదైనా వస్తాయి అంటే, అవి రావటానికి ఫలాన 3,4 గ్రహాలు కారణం అంటే, ఆ గ్రహాలకి ఇప్పుడే ఏదో ముందు విరుగుడు ఉంది అంటే అది

Priority ◀ Assignment ◀

చేసుకొని we are ready to face 2024 అని అంటాం Insecurity అది పద్ధతి కాదు. రానీ ఏమి వస్తుందో రానీ కుటుంబంలో కలహం వస్తుందా, రానీ వచ్చినప్పుడు పెద్దమనుషులతో మనం దాన్ని పరిష్కరించుకుందాం. లేదా అనారోగ్యం వస్తుందా?

APRIL 2019

S	M	T	W	T	F	S
•	1	2	3	4	5	6
7	8	9	10	11	12	13
14	15	16	17	18	19	20
21	22	23	24	25	26	27
28	29	30	•	•	•	•

Wk. 11 శని, వచ్చినప్పుడు అది కూడా ఒక పరీక్ష ఆ

World Disabled Day; World Consumer Rights Day

పరీక్షకి మనం నిలబడదాం. ఈ విధంగా ఈశ్వరుని యందు భక్తి కలిగి
భవిష్యత్తుని మనోబలంతో ఎదుర్కొనేందుకు మనం తయారు చేసుకోవాలి
మనస్సును కానీ, ముందే భవిష్యత్ లోకి తొంగి చూసే ప్రయత్నం చేసి, ఏదో
ఒక Basis మీద ఆ భవిష్యత్ ని Manipulate చేసే ప్రయత్నం చేస్తున్నారంటే
వాడు ఆ అహంకారము, ఆ అహం ప్రత్యేకం ఉన్నదే, that Manipulative
Self Becomes stronger & stronger. అది మనిష్యులు Inner
growth & ఆ అంతర్యమైన వికాసానికి అది పద్ధతి కాదు.

→ ఇక్కడ ఈ శ్లోకంలో 'ఆజ్ఞాపాలక భగవాన్'. ప్రతి culture లోనూ
ఈశ్వరుని గురించి ఎలాంటి భావన ఉంటుంది? ఈశ్వరుడు మనల్ని judge
చేయడానికి wait చేస్తున్నాడు అక్కడ. He is going to judge us.
ఆయన సర్వ శక్తిమంతుడు, సర్వజ్ఞుడు, & it is in his hands,
weather to grant heaven (or) Hell to me & He is going to judge
ఈ విధంగా మనం ఈశ్వరుణ్ణి భావన చేస్తాం.

→ కానీ ఎక్కడైనా మీరు ఈశ్వరుడు మీ చెప్పుచేతలలో నడిచే
ఆజ్ఞాపాలకుడు. మీరు ఆజ్ఞ వేస్తారు. ఈశ్వరుడు పాటిస్తాడు. అటువంటి
ఈశ్వర రూపం మీకు ఎక్కడైనా దర్శనం ఇస్తుందా? ఏ సందర్భంలో నైనా మీకు
అలాంటి ఈశ్వరుడు ఎక్కడైనా కనబడతాడా కనబడడు.

→ ఇది ఎలాగంటే డబ్బున్న పాలించే మహారాజు మారువేషంలో మీ దగ్గర
నౌకరుగా చేరాడనుకోండి, మీరు ఆజ్ఞలను జారీ చేస్తారు, ఆయన అన్నింటిని
పాలించేస్తాడు. ఆజ్ఞా పాలక.

→ ఇక్కడ భక్తుని యొక్క ఆజ్ఞను పాలించే భగవానుడు మనకి దర్శనం
ఇస్తాడు. భక్తుడు ఒకప్పుడు అజ్ఞానం చేత కొంచెం పొగరుమోతు
అనంగా ఆజ్ఞను జారీ చేసే level లో మాట్లాడినా భగవానుడు
Protest చేయడు ఉదా: kitchen కి కావలసిన సామాను.

→ ఇక్కడ ఉన్న symbolysim ఏమిటంటే, భగవంతుడు భక్తుని యొక్క
ఆజ్ఞకి కూడా పాటించడానికి సంసిద్ధంగా ఉంటాడు. గీతలో చాలా సందర్భాలలో
ఆ రకమైన ప్రసంగాన్ని శ్రీకృష్ణుడు చేస్తాడు. ఓ చోట ఏమంటా ఉంటే
"అహం భజామ్యహం". భక్తుడు నన్ను భజిస్తే, భక్తుడు ఉంటే ఎవరు

Assignment భగవంతుణ్ణి భజించేవాడు Priority భక్తుడు కదా!, భక్తుడు
నన్ను భజిస్తే, నేను భక్తుణ్ణి భజిస్తాను అని అంటాడు. అని
ఎవర్ని నన్ను ఏవిధంగా భజన చేస్తారో, ప్రపద్యంతే అంటే, ప్రపత్తి
చేయుట అంటే భక్తి చేయుట అని. ఎవర్ని ఏవిధంగా, నామమయం
లో భక్తి చేస్తారో, వాళ్లనుభయంలో అలాగే నేను భక్తి చేస్తాను

MARCH 2019

M	T	W	T	F	S	S
				1	2	3
4	5	6	7	8	9	10
11	12	13	14	15	16	17
18	19	20	21	22	23	24
25	26	27	28	29	30	31

→ నా విషయం లో మీరు భక్తి చేస్తే నేను మీ కోరికలని తీరుస్తాను మీకు Heaven లో seat ఇస్తాను, మీకు అనేక సిద్ధులని అనుగ్రహిస్తాను అలా మాట్లాడటం లేదు ఆయన. నాకు నీవు సేవ చేస్తే, నేను నీకు సేవ చేస్తాను. ఎంత Glorious language చూడండి అలా ఉండాలి. ఎప్పుడూ కూడా అహంకారంగా ఉండకూడదు. భగవాన్ని వచనం లో ఎక్కడా మనకు అహంకారం కనబడదు. శ్రీకృష్ణుడు He is a king maker He could become a king If he wish. ఎందుకంటే ఆయన The law system ఏమిటంటే. శత్రు రాజుని ఎవరు సంహరిస్తే వాళ్ళ రాజ్యం మొత్తం వస్తుంది ఇప్పుడు శ్రీరాముడు రావణాసురుడిని సంహరించగానే లంకాధిపత్యం శ్రీరామునికి వస్తుంది. అప్పుడు శ్రీరాముడు విభీషణునికి పట్టాభిషేకం చేయమని లక్ష్మణునికి ఆదేశం ఇస్తాడు. అప్పుడు లక్ష్మణుడు వెళ్ళి విభీషణునికి పట్టాభిషేకం చేస్తాడు అదేవిధంగా శ్రీకృష్ణుడు కంసుని సంహరించిన వెంటనే మధురా నగర సామ్రాజ్యం అంతా కూడా శ్రీకృష్ణుని అధీనంలోకి వస్తుంది. అప్పుడు శ్రీకృష్ణుడు స్వయంగా jail కి వెళ్ళి, తల్లిదండ్రులని jail లోంచి విడిపించి, ఉగ్రసేన మహారాజుని విడిపించి ఆయనని సకల లాంఛనాలతోటి రాజసభకి తోడ్కొని వచ్చి సింహాసనం పై స్వయంగా ఆయనని కూర్చోబెట్టి, తన దారిన తాను గురుకులానికి వెళ్ళిపోతాడు అంతేగాని ఆ సింహాసనం మీద తాను కూర్చోడు.

→ So King Maker, He has all the power కానీ ఎప్పుడూ కూడా Power ఉన్నవాడిలాగ మాట్లాడడు, చాలా వినయంగా మాట్లాడతాడు. శ్రీకృష్ణుని దగ్గర నేర్చుకోదగ్గ లక్షణాలు చాలా ఉన్నాయి. గీతలో ఆయన చెప్పిందంటే ఆయన జీవితానుభవాన్ని గీతగా చెప్పాడు అనిపించి ఒక Intellectual level లో Management Lecture ఇచ్చి నేర్పి చెప్పింది కాదు. తన జీవిత అనుభవాన్ని, తాను దర్శించిన సత్యాన్ని, తాను జీవించిన విధానాన్ని ఒక ఉపదేశం కింద అర్జునుడికి బోధించాడు

→ కాబట్టి చాలా Interesting Approach. It is ఇలా అర్థం చేసుకోవాలి గీతని. శ్రీకృష్ణుడు గీతని ఒక ఉన్నతమైన స్థానంలో కూర్చున్న గురువు శిష్యులకి ఉపదేశం చేసినట్లు అలా చెప్పలేదు ఆయన. ఒక మిత్రుడికి చెప్పినట్లు చెప్పాడు. ఒక Friend ఇంకో Friend కి చెప్పినట్టుగా తన జీవిత అనుభవాన్ని "ఇలా నా అనుభవం ఉంది. నువ్వు కూడా ఈ అనుభవాన్ని సొంతం చేసుకో" అన్నట్టుగా చెప్పాడు గీతని.

17 Sunday

APRIL 2019

S	M	T	W	T	F	S
•	1	2	3	4	5	6
7	8	9	10	11	12	13
14	15	16	17	18	19	20
21	22	23	24	25	26	27
28	29	30	•	•	•	•

Priority ◀ Assignment ◀

→ తుల్య నిందా స్తుతి: అంటాడు. నిందించినా స్తుతించినా మనం నిశ్చలంగా ఉండాలి అంటాడు. ఆయన అలా ఉన్నవాడు ఆయనని నిందించినప్పుడు కూడా చిరునవ్వు చెరగకుండా అలాగ కూర్చొని ఉంటాడు. చిరునవ్వు చెరగకుండా, అలా కూర్చొని ఉంటాడు.

→ ఆయన వ్యక్తిగతంగా అనుభవించిన Values, Experience చేసిన values
ఏవైతే ఉంటాయో వాటినే బోధిస్తాడు. అంతేగాని theoritical గా బోధించడు
→ కనుక ఈ శ్లోకం లో "భక్త పాలక భగవాన్" మనకి దర్శనమిస్తాడు
* → తరువాత ఇంకొకటి ఏమిటంటే శ్రీకృష్ణుడు గీతలో 12వ అధ్యాయంలో చెప్తాడు
భక్తి లక్షణాలు చెప్తూ "యో మే భక్త స మే ప్రియః" అంటాడు
యః మే భక్తః = ఎవడైతే నా భక్తుడో, భక్తుడంటే అర్థం ఏమిటి?
"సా త్వస్మిన్ పరమ ప్రేమ రూపా" భక్తికి Definition ఇది. ఈశ్వరుని యందు
సర్వమును అతిశయించిన ప్రేమ ఏదిగలదో, అనురాగము లేక ప్రేమ ఏది గలదో
దానికి భక్తి అని పేరు. మీరు కుటుంబంలో వ్యక్తుల మీదనైనా, ఇతర
వ్యక్తుల యెడల మీరు ప్రేమ కలిగి ఉంటే దాన్ని భక్తి అనరు. అదే ప్రేమని
మీరు ఈశ్వరుని వైపు మరలిస్తే, దానికి భక్తి అని పేరు. ఈశ్వరుని యందు
ఉండే ప్రేమకి భక్తి అని పేరు. "యో మే భక్తః" ఎవడు నా భక్తుడో, అంటే
ఎవడు నాయందు ప్రేమ గలవాడో, స మే ప్రియః వాడియందు నాకు ప్రేమ
గలదు. Very clear so ఈశ్వరుని యెడల మీరు అనురాగాన్ని కలిగి
ఉంటే, ఈశ్వరుడు మీ యెడల అనురాగమును కలిగి ఉంటాడు. It is a
2 way path. మీరు లౌకిక పదార్థముల యెడల అనురాగమును కలిగి
ఉన్నారనుకోండి, that is a one way traffic. Eg: sofa అంటే నాకు
ప్రీతి అంటే sofa తిరిగి నిమ్మల్ని ప్రేమించలేదు. మీరు sofa ని ప్రేమించటం
లో సంతోషపడుతుంది గాని, తిరిగి మళ్ళీ మిమ్మల్ని ప్రేమించటం అనేది దానికి
చేతకాదు. అది జడ పదార్థం అది. ఇంక, కుటుంబ సభ్యుని గాని, ఇతర
వ్యక్తిని నేను ప్రేమిస్తున్నాను అని మీరు చెప్పినట్లయితే, fair enough అతడు
తిరిగి మిమ్మల్ని ప్రేమించవచ్చు ప్రేమించకపోవచ్చు. There is No rule
that you have to love back. అందుచేతనే కేవలం సంసారంలో మీరు ఇతర
వ్యక్తుల యొక్క ప్రేమ మీద ఆధారపడటం ఎపుడూ చేయకూడదు. అందుచేతనే
→ మన పెద్దలు ఏమని చెప్పారంటే ధర్మ బద్ధంగా వివాహం చేసుకొమ్మని
చెప్పారు గానీ, ప్రేమ బద్ధంగా వివాహం చేసుకోమని చెప్పలేదు. బద్ధ అంటే
Binding. What is the Bondage? వివాహము అంటే ఒక పురుషుడు,
ఒక స్త్రీ కలిసి జీవించటానికి నిర్ణయం చేసుకుంటారు. ఒక Bondage it is
So ఈ Bondage కి మూలంలో ఏమి ఉన్నది?
"ప్రేమ - వద్దు., ధర్మము - Yes" ఎందుకంటే ఈ ప్రేమ
అనేది such a flimzy thing it is. ప్రేమ అనేది దాన్ని
మీరు పెద్దపీట వేసినట్లయితే, దానికి తోడుగా ధర్మము,

Assignment Priority

MARCH 2019						
M	T	W	T	F	S	S
•	•	•	•	1	2	3
4	5	6	7	8	9	10
11	12	13	14	15	16	17
18	19	20	21	22	23	24
25	26	27	28	29	30	31

→ఇప్పుడు, రెండింటికి కలిపి తాడు కట్టారనుకోండి, రెండు పేటలు పక్క
తాడు కట్టేస్తే, ఒక పేట తెగినా రెండో పేట నిలబడుతుంది. మరి ఒకే పేట
తాడు కడితే తెగిపోతే ఇంక ఆగిపోవటమే అది. ఈ ప్రేమ అలాంటిది. ప్రేమ
మంచిదే, ప్రేమ వివాహం అయినా కూడా, ధర్మబద్ధంగా చేసుకోవాలి, so that
ఆ ప్రేమ అనే బంధానికి తోడుగా ధర్మము అనే బంధం కూడా కలుస్తుంది
→We are commited to live together for the life Not only by
virtue of mutual love, but also by vertue of righteousness(ధర్మ)
→ఇప్పుడు ఈ Mutual love అనేది Incidental అనుకోండి, అంటే కొన్ని పరిస్థితుల
వల్ల నిర్మాణమైనది అనుకోండి, ఆ పరిస్థితులు అలా ఉండవు. పరిస్థితులు
ఎప్పుడూ మారిపోతూ ఉంటాయి. ఆ పరిస్థితులు మారిపోయినప్పుడు ఈ ప్రేమ
తగ్గిపోతుంది. కానీ ధర్మం ఏం చేస్తుందంటే It takes over కాబట్టి
కేవలం Mutual love b/n Individuals మీద Base చేసి మీరు you
can not really plan for the whole life. చాలా Risky Business
అది. అందుకే ప్రేమకి తోడుగా ధర్మం ఉండాలి. ముందు ప్రేమ పెట్టాలా, ధర్మం
పెట్టాలా అని నన్ను అడిగితే ముందు ధర్మము, తరువాత ప్రేమ అని నేను చెప్తాను
→ఎందుకంటే ఈ ప్రేమ చాలా flimzy thing it is, చాలా weak bond it is
ఎందుకంటే It is highly context Based, Highly Incidental. ఆ
పరిస్థితుల ప్రభావం చాలా ఎక్కువగా ఉంటుంది ప్రేమకు, whereas ధర్మము
స్థిరంగా ఉంటుంది
→భగవంతుని విషయంలో ప్రేమ చేసినట్లయితే, మళ్లీ తిరిగి భగవంతుడు
మనల్ని ప్రేమిస్తాడు. You cannot say this with reference to human
relationships including Marriage. Whereas ఈశ్వరునితో ఉండే
Relationship చాలా మౌలికమైన అనుబంధం, ఆ అనుబంధము Incidental కాదు
పరిస్థితులను బట్టి వచ్చింది కాదు. అసలు మౌలికంగా నేను ఉన్నాను. "అహం అస్మి"
అనేటువంటి ఆ point దగ్గర అంతర్లీనంగా ఉన్న చైతన్యం తోటి, " "
అనే పరిచ్ఛిన్న వ్యక్తిత్వ భావన మూలంలో ఏ సచ్చిదాత్మ గలదో అది ఈశ్వరుడు
కాబట్టి, అత్యంత మౌలికమైన వ్యక్తిత్వానికి దాని మూలంలో అధిష్టానంగా
ఉన్న సచ్చిదాత్మకి చాలా మౌలికమైన సంబంధం, విడదీయరాని సంబంధం.
→అది ఆ సంబంధాన్ని గుర్తించకుండా మిగతా సంబంధాలే
శాశ్వతం అని అనుకుంటే చాలా Danger is there. కాబట్టి
మిగిలిన సంబంధాలు Incidental. పరిస్థితులని బట్టి వస్తాయి
ఆ పరిస్థితులు కొనసాగినంత కాలం కొనసాగుతాయి. పరిస్థితులు

Priority Assignment

APRIL 2019

S	M	T	W	T	F	S
•	1	2	3	4	5	6
7	8	9	10	11	12	13
14	15	16	17	18	19	20
21	22	23	24	25	26	27
28	29	30	•	•	•	•

మారిపోయినప్పుడు ఇంక ఆ సంబంధాలు ఉండవు.
→ ఇప్పుడు భార్య, భర్త లలో ఒకరికి ఆయుర్దాయం పూర్తయితే That is the End of it. Where as ఈశ్వరుడికి జీవుడికి ఉండే ఈ అనుబంధం ఉన్నది ఆది ఆయుర్దాయం పూర్తయినా అది పూర్తవదు. అది కొనసాగిపోతుంటుంది అలాగ. అది నీవు లేక యోగ్య స్వరూపము ఈశ్వరుడే అని గుర్తించక పోయి ఈశ్వరునిలో ఐక్యం అయ్యే వరకు కూడా, జీవుడికి ఈశ్వరునికి మధ్య ఉన్న విడదీయరాని సంబంధం అలా కొనసాగిపోతూనే ఉంటుంది. అది జన్మ జన్మాంతరాల నుంచి వస్తుంది. నేను ఇంకా ఎన్ని జన్మ ఎత్తినా అన్ని జన్మలలో కూడా ఇది కొనసాగుతూనే ఉంటుంది కాబట్టి ఆ సంబంధాన్ని గుర్తించాలి. That very fundamental relationship it is. మిగతా Relationships అన్నీ తరువాత వస్తాయి. ఈ fundamental Relationship నే ఈశ్వరునికి, జీవునికి ఉండేటువంటి అనుబంధము. అంచేతనే జీవుడు ఈశ్వరుని యెడల అనురాగాన్ని చూపిస్తే ఈశ్వరుడు జీవుని యెడల అదే మోతాదులో అనురాగాన్ని చూపిస్తాడు "యో మే భక్తః స మే ప్రియః"
→ కనుక జీవితంలో ఈశ్వర భావనని బాగా బలంగా మనం తెచ్చుకునే ప్రయత్నం చేయాలి. ఎందుకంటే ఈశ్వరుడు ఏ చోటు, వస్తువు వేషం వేసుకొని కనపడడు. అదృశ్యంగా దాగి ఉంటాడు సర్వత్ర. ఈ సంసారం ఏ వేషం వేసుకొని, పగటి వేషాల వంటి వేసుకొని Dance చేస్తూ, ఆకర్షించేస్తూ ఉంటుంది. అటువంటి మన ముందు చాలా బలంగా ఆకర్షిస్తూ కనబడేటువంటి ఈ సంసారము మిథ్య అని గుర్తించాలి. కంటికి కనపడకుండా, చెవికి వినపడకుండా, ఇంద్రియాలకి గోచరం కాకుండా, అదృశ్యంగా ఉండేటువంటి ఈశ్వర తత్వమే సత్యము అని గుర్తించాలి. చాలా సామాన్యమైన విషయం ఏమీ కాదు. ఆ గుర్తింపు నుండి ఈ సంసారం నుండి వైరాగ్యం, ఆ అదృశ్యం అయినటువంటి ఈశ్వరుని యందు అనురాగం. ఇక్కడ విరాగ, అక్కడ రాగ. ఆ స్థితిని నిర్మాణం చేయాలి అలాగ మనం ఈశ్వరునికి ఎంత దగ్గరగా వెళ్ళగలిగితే, అంత దగ్గరగా ఈశ్వరుడు మనదగ్గరకి వస్తాడు.
→ "యో మే భక్తః స మే ప్రియః" this is the psychology of భక్తి. భక్తి అంటే అదేం సామాన్యమైన విషయం ఏం కాదు. భక్తి is a very Big topic భక్తి అంటే చాలా మంది ఏమనుకుంటారంటే, దేవునికి పూజ చేసిన, మొక్కుబడులు పెట్టిన, మన తరపునుంచి మనం ఇవ్వాల్సిన ముడుపులు మనం చెల్లించేస్తుంటే, ఈశ్వరుడు దానికి వడ్డీతో సహా Return మనకి ఇచ్చేస్తుంటాడు.. మనం ఏదైనా కోరికను మనం చేసుకోలేకపోతే ఈశ్వరుడు వచ్చి చేసి పెడుతుంటాడు అని

Assignment Priority

MARCH 2019

M	T	W	T	F	S	S
•	•	•	•	1	2	3
4	5	6	7	8	9	10
11	12	13	14	15	16	17
18	19	20	21	22	23	24
25	26	27	28	29	30	31

ఆరకంగా మీరు భక్తికి మొదలు పెడితే, Frustration వచ్చేస్తుంది. ఆ భక్తి నిలబడే భక్తి కాదు. ఎందుకంటే ఈశ్వరుడు ఒకప్పుడు obilise చేస్తాడు, ఒకప్పుడు చేయడు. He has his own scheme of thin King. He has to obilize toomeny people. ఆయన ఈ Party వాళ్ళను obilige చేయాలి కాబట్టి, He has his own way of obilizing things. కాబట్టి అలా మొక్కులు కట్టేసి Results కోసం చూస్తూ ఉండటం అనేది పద్ధతి కాదు.

→ ఇతే నేను. గమనించండి ఏమిటంటే సమాజంలో భక్తికి లోటు లేదు, ఎందుకంటే the Raw material is there Divotion is there spiritual socity. దానికి సక్రమంగా దాన్ని Invoke చేసి, దానికి జ్ఞానంతో రంగరిస్తే చాలా గొప్ప సంస్కారులను నిర్మాణం చేయొచ్చు. కానీ సమాజంలో మనకి అలా కనపడదు. సమాజంలో వాళ్ళు ఏం చేస్తారంటే భక్తి భావన ఉంది కదా సమాజంలో దాన్ని తెలిసో, తెలియకో Exploit చేసి దానికి wrong direction ఇచ్చి, Exploit చేసి మన పబ్బం గడుపుకుందాం అనే ధోరణిలో ఆలోచించకూడదు చాలా తప్పు అది. ఎప్పుడూ అలా ఆలోచించకూడదు

→ సమాజంలో భక్తి ఉంది, కొంచెం Raw గా ఉంది Eg:- వజ్రం.

→ భక్తి యొక్క స్వరూపాన్ని, చరిత్ర, గీతాచార్యుడు బోధించి ఉన్నాడు. మహాత్ములు కొన్ని రంగాల్లో ఉంది, తేలిక గా ~~ఉండొచ్చును~~ ఉండే చోట తేలికగా ఉంది కఠినంగా ఉండే చోట కఠినంగా ఉంది. ఎవరి స్థాయికి దగ్గట్టుగా అన్ని స్థాయిలలో ఉంది. నారద భక్తి సూత్రాలు ఉన్నాయి, భక్తి రసాయనం అని మధుసూదన సరస్వతి గ్రంథం ఒకటి ఉంది. భగవద్గీతలో భక్తి ఉంది. ఇంకా భక్తి మీద అనేక గ్రంథాలు మహాత్ములు ఎంతో మంది రాసిన గ్రంథాలు ఉన్నాయి. సమాచారం అలా ఉంది. ఎలాగొచ్చు జాగ్రత్త గా దాన్ని Co-relate చేసి, వాటిల్లో ఉండే సారాన్ని పైకి తీసి, వ్యక్తులకి అందజేయటమే

→ సో ఈ శ్లోకంలో మనం గమనించవలసింది అజ్ఞానాలకి భగవానుకి. "భగవంతుడి యొక్క ఆజ్ఞను మనం పాటిస్తే. మన ఆజ్ఞని ఆయన పాటిస్తాడు. మనకి సేవ చేస్తాడు. మనకి కావలసిన ఉపకారం చేసి పెడతాడు. చేస్తూనే ఉన్నాడు Already సేవ.. అన్ని సమయాల్లోనూ అవకాశాలు ఇస్తున్నాడు, బోలెడంత సేవ చేస్తున్నాడు. ఈశ్వరుడే అనుగ్రహిస్తున్నాడు కదా. సో ఈశ్వరుణ్ణి ప్రేమించగలిగితే ఈశ్వరుడు మనల్ని ప్రేమిస్తాడు. So it is a very fruitful relationship b/n the individual & ఈశ్వర very gratifying Relation. జాగ్రత్తగా దాన్ని అర్థం చేసుకొని మనం అనుసరించాలి ఉంటుంది. ఇది ఈ శ్లోకం యొక్క విషయం

~~౨వ~~ 25వ శ్లోకం :-

" భీష్మ ద్రోణ ప్రముఖతః సర్వేషాంచ మహీక్షితామ్ ।
ఉవాచ పార్థ పశ్యైతాన్ సమవేతాన్ కురూనితి ॥ 25 ॥ "

→ రెండు సేనల మధ్యలో నిలబెట్టమన్నాడు కదా, శ్రీకృష్ణుడు చెప్పినట్లుగా అలాగే చేసాడు. సేనయోరుభయోర్మధ్యే రథం స్థాపయ - స్థాపయిత్వా.

→ " శ్రీకృష్ణుడు, ఉత్తమమైన ఆ రథమును రెండు సేనల మధ్యలో భీష్ముడు, ద్రోణుల ఎదుట, మహారాజులందరి యెదుట నిలబెట్టి ఇట్లు పలికెను " ఓ కుంతీపుత్ర ఇచట సమావేశమైన ఈ కౌరవులను చూడుము

→ శ్రీ శంకర భాష్యము

Last class లో ధర్మం యొక్క వాక్యం చెప్పాను. ఇప్పుడు ఈశ్వరుడు సృష్టించేటప్పుడు ధర్మాన్నే సృష్టిస్తాడు గదా. ఈశ్వరుని సృష్టిలో ధర్మమే ఉంటుంది ఈశ్వరుని సృష్టిలో అధర్మం ఉండదు. ఆయన నివృత్తి ధర్మము, ప్రవృత్తి ధర్మము, రెండు రకాల ధర్మాన్ని సృష్టిస్తాడు. ప్రవృత్తి ధర్మం కోసం మరీచి మొదలైన వాళ్లను సృష్టించాడు నివృత్తి ధర్మం కోసం సనక, సనందనాదులను సృష్టించాడు. ఆయన అధర్మాన్ని సృష్టించడు. ఈశ్వరుడు అధర్మాన్ని ఎందుకు సృష్టిస్తాడు, ఈశ్వరుడు ధర్మాన్ని సృష్టిస్తాడు, అధర్మాన్ని మనం నిర్మాణం చేసుకుంటాం. ఆ మాట చెప్తున్నారు.

" దీర్ఘేణ కాలేన అనుష్ఠాతౄణాం కామోద్భవాత్ హీయమాన వివేక విజ్ఞాన హేతుకేన అధర్మేణ అభిభూయమానే ధర్మే ప్రవర్ధమానే చ అధర్మే, జగతః స్థితిం పరిపిపాలయిషుః స ఆదికర్తా నారాయణాఖ్యో విష్ణుః భౌమస్య బ్రహ్మణః బ్రాహ్మణత్వస్య రక్షణార్థం దేవక్యాం వసుదేవాత్ అంశేన కృష్ణః కిల సంబభూవ। "

→ ఈశ్వరుని సృష్టిలో ధర్మమే కానీ అధర్మం లేదు, ఈశ్వరుని సృష్టిలో సుఖమే కానీ దుఃఖం లేదు. దుఃఖాన్ని జీవుడు సృష్టించుకుంటాడు. ఆ దుఃఖం కోసం అధర్మాన్ని జీవుడు సృష్టించుకుంటాడు జీవుడికి ఎందుకు, ఈ Pressure జీవుడికి ఎక్కడనుండి వచ్చింది

Assignment
Priority

08:00 → Where ఎ. కౌరవులు యుద్ధానికి సిద్ధపడ్డారో గాని మన పక్షాన ధర్మం ఉంది
అనే నామీ ఆ రకమైన inner confidence ఎవరికీ లేదు. ద్రోణాచార్యునికి,
09:00 భీష్మునికి ఎవరికీ లేదు.
→ వాళ్ళు ఆ "ఇది మనం చేస్తున్నది పొరపాటు" అనే ఆ instinct, ఆ
10:00 consciousness అంటారు. దాని పేరు ఏమైనా, ఆ అంత జ్ఞానికి పైకి రాకుండా
వాళ్ళు కేవలం అహంకారానికి, ద్వేషానికీ importance ఇచ్చి యుద్ధం
11:00 చేయడానికి వచ్చారు. అధర్మం చేస్తున్నాము అని వాళ్ళ మనసులో వాళ్ళకే
తెలుసు అందుచేత వాళ్ళకే చాలా భయపడిపోయారు. కాబట్టి
12:00 → ధర్మం వలన భయానికి అవకాశం లేదు. అధర్మంలో ఎప్పటికీ భయమే
ఉంటుంది. భయం తప్ప మరేమీ ఉండదు. ఎం ఇదో అందమైన విషయం.
Lunch ✳ → ఎవరైతే కౌరవులు అధర్మాన్ని పాటిస్తున్నారో వాళ్ళు మాత్రమే భయపడ్డారు.

13:00 20½ శ్లోకము:-

14:00 "అథ వ్యవస్థితాన్ దృష్ట్వా ధార్తరాష్ట్రాన్ కపిధ్వజ: ।
ప్రవృత్తే శస్త్ర సంపాతే ధనురుద్యమ్య పాండవ: ॥
15:00 హృషీకేశం తదా వాక్యమిదమాహ మహీపతే ।

16:00 "ఓ మహారాజా, తరువాత హనుమంతుడు ధ్వజమునందు గల పాండుపుత్రుడగు
అర్జునుడు యుద్ధమునకు సన్నద్ధులై ధృతరాష్ట్ర పుత్రులను చూచెను.
17:00 బాణముల ప్రయోగము ఆరంభము కాబోవుచున్నది. అప్పుడు అతను ధనస్సు
పైకెత్తి సర్వాంతర్యామి యగు శ్రీకృష్ణుని ఉద్దేశించి ఈ మాట పలికెను"

18:00

→ మహీపతే - మహారాజా.
Eve. కపిధ్వజ: - అర్జునుడు. - Army unit's insignia
హనుమంతుడు - శ్రీకృష్ణుడు కథ. - పిశాచ భాష్యము.

Priority

Assignment

MARCH 2019

S	M	T	W	T	F	S
31	•	•	•	•	1	2
3	4	5	6	7	8	9
10	11	12	13	14	15	16
17	18	19	20	21	22	23
24	25	26	27	28	29	30